కర్నూలు | నంద్యాల

వార్త

12 ఫిబ్రవరి 2026 గురువారం పేజీలు 4


# ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నదే.. ప్రభుత్వ లక్ష్యం



**నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధిః** ప్రజలకు ఏపీ ఫైబర్ నెట్ ద్వారా మెరుగైన విస్తృమైన సేవలు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందని రాష్ట్ర పెట్టుబడులు, మౌళికసదుపాయాల శాఖమంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్ అండ్ బి శాఖ కార్యాలయంలో ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానసపుత్రిక అయిన ఫైబర్ నెట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని మంత్రి అకాంక్ష. ముఖ్యమంత్రి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ళలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కూడ చర్చ జరిగిందన్నారు. ఈసమావేశంలో ఏపీ ఫైబర్‌నెట్ ఎండీ గీతాంజలి శర్మ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మయూర వాహనంపై..
# ఆది దంపతుల విహారం..!

**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :**
మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింప బడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నాలుగవ రోజైన బుధవారం నాడు శ్రీ స్వామి అమ్మ వార్లకు విశేషపూజలు జరిపించ బడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్య హవనాలు, రుద్రహోమం, చండీ హోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. సాయంకాలం ప్రదోషకాల పూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి.



**మయూర వాహనంపై ఆది దంపతుల విహారం:** బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయం కాలం శ్రీ స్వామి అమ్మవార్లకు మయూరవాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో మయూర వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత ఆలయ రాజగోపురం వరకు శ్రీ స్వామి అమ్మవార్లను తోడుకొని వచ్చి వెలుపల గంగాధర మండపం నుండి శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో శ్రీ స్వామి అమ్మవార్లను భక్తులు కనులారా దర్శించుకుని తన్మయత్వం పొందారు. ఊరేగింపు కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పి.రమేష్ నాయుడు ,శ్రీశైల దేవస్థానం ఆలయ ఈవో ఎం. శ్రీనివాసరావు ,అధికారులు, అర్చక స్వాములు, వేద పండితులు,భక్తులు గ్రామోత్సవములో పాల్గొన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్ర డోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, శంఖం, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



# శివమాల..పరమేశ్వరుడి లీల..!



- శివదీక్ష... జన్మ:త రక్ష.. రక్ష..
- మొదలైన శివస్వాముల పాదయాత్రలు..
- శ్రీశైలం మల్లన్నను దర్శించుకోనున్న స్వాములు..
- దారి పొడవునా అన్నదాన సత్రాలు, తాగునీటి వసతులు సిద్ధం..



**కోసిగి, ప్రభాతవార్త :**

**ప్రస్తుతం అంతా శివ దీక్షమయమైంది..ఈ నెల 15వ తేదిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇప్పటికే పలువురు శివమాలధారణ స్వీకరించారు. మానవుడు భగవద్భక్తితో ఉండేందుకు కామ, క్రోదాది అరిషడ్మార్గాలను జయించడంతో పాటు మోక్షం పొందేందుకు ఈ దీక్షలు ఉపకరిస్తాయి.. ఈ దీక్షలలో అత్యుత్తమమైనది శివదీక్ష..శివుడిని ఆలంబనగా చేసుకుని దీక్షకు పూనుకుంటారు. త్రేతాయుగంలో పార్వతీ, ద్వాపర యుగంలో అర్జునుడు..ఇలా ఎందరో శివదీక్షను స్వీకరించి తరించినట్లు పురాణాలు చెపుతున్నాయి.. జగద్గురు ఆదిశంకరాచార్యులు కూడా శివుని కొలిచాడట..దత్తాత్రేయుడు మొదలు ఎందరో మహార్షులు, మహానుభావులు ఈ దీక్షను ఆచరించినట్లు గురుస్వాములు తెలుపుతున్నారు. అందుకే ఈ దీక్షను చేపట్టేందుకు ప్రతి ఏడాది భక్తులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.**

• వివరాలు 2లో



మాఘమాసంలో మొదలు చేసి మహాశివరాత్రి (మహాశిలింగోద్భవ కాలం) వరకు 41 రోజులుగా శివమాల ధరించిన స్వాములు శివుని ధ్యానంలో ఉంటారు. అయితే ఇప్పటికే మాలధారణ చేసిన స్వాములు శివరాత్రి రోజు శ్రీశైలం మల్లన్న స్వామిని దర్శించుకుని దీక్షను విరమించే ఏర్పాట్లలలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగానే కొందరు వాహనాలలో స్వామిని దర్శించుకునేందుకు వెళ్లేందుకు. కొందరు కాలి నడక స్వామిని దర్శించుకునేందుకు పయణమయ్యారు. కర్నూలు జిల్లాతో పాటు పలుచోట్ల నుండి దీక్షను తీసుకున్న శివస్వాములు పాదయాత్రలో శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. వీరికి భక్తి శ్రద్దలతో మహిళలు, చిన్నారులు హారతులతో వీడ్కోలు పలికారు. అంతేకాక ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా నలుమూలల నుండి పలువురు స్వాములు మల్లికార్జునుడిని దర్శించుకునేందుకు పాదయాత్ర కూడా మొదలు పెట్టారు.

## గోరంట్లలో..
# మద్యం మాఫియా ..!

- బెల్టు ఇరగదీత ఎక్కడా ..?
- అటు వైపు వెల్లని ఎక్సైజ్ , పోలీసులు
- విచారించి చర్యలు తీసుకుంటాం
- ఎక్సైజ్ సి.ఐ ఎం. మంజుల



**కోడుమూరు,ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ః** కోడుమూరు ఎక్సైజ్ పరిధిలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఎక్కడైనా .. బెల్టు వ్యాపారాలు నిర్వహిస్తే బెల్టు తీస్తామని కూటమి ప్రభుత్వ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటుగా హెచ్చరిస్తూ వాటిపై గట్టి నిఘాతో పాటు చర్యలు తీసుకోవాలని ఇటు ఎక్సైజ్ శాఖతో పాటు అటు సివిల్ పోలీసు శాఖలను ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వ ఉత్తర్వులు ఇక్కడ అమలుకు నోచుకోవడం లేదనే విషయం సర్వత్రావ్యక్తం అవుతోంది. దీంతో అక్రమ మద్యం అమ్మకాలకు అడ్డు అదపులేకుండా పోయిందనే విమర్శలు గుప్పుమంటున్నాయి. బెల్టు వ్యాపారాలను అధికారులు నిలువరించలేక పోవడంతో బెల్టు వ్యాపారాలకు తెరలేపారు. కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో బెల్టు మాఫియా రాజ్యమేలుతోంది. ఈ వ్యాపారాలకు గోరంట్లను కేంద్రంగా చేసుకొని ఆయా గ్రామాలకు యథేశ్ఛగా మద్యం తరలిస్తూ భారీగా సొమ్ముచేసుకుంట్నుట్లు తెలిసింది. ఆ బెల్టు షాపులకు అంతా కర్నూలు,వెల్దుర్తి మండలాల నుంచి ప్రతి నెల భారీగా దిగుమతి చేసుకొని లక్షలాధి రూపాయలను ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకొక్కక్క బాటిల్స్ నుంచి రూ.30ల నుంచి రూ.50ల వరకు అమ్ముతున్నడంతో ఆ ధరలకు తప్పని సరిగా మద్యం ప్రియులు వాటిని కొనాల్సి వస్తోంది. ఇది ఇలా ఉంటే వీటి మాటున కర్నాటక మద్యంను తీసుకొచ్చి వ్యాపారం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ గ్రామంలో సాగించే బెల్టు అమ్మకాలపై స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు స్థానిక పోలీసులు కూడా అటు వైపు వెళ్లక పోవడం గమనార్హం. ఈ అమ్మకాల వల్ల తమ వ్యాపారాలు గణనీయంగా తగ్గిపోయ్యాయని వీటిపై చర్యలు తీసుకోకపోతే మద్యం అమ్మకాలు చేయలేమని కోడుమూరు పట్టణంలోని మద్యం నిర్వాహకులు స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారుల దగ్గర గోడును వినిపించడంతో పాటు దుఖాణాలకు తాళాలు వేసుకుంటామని కూడా తెల్పిన సందర్భాలున్నాయి. బెల్టు వ్యాపారాలకు తెరలేపిన నిర్వాహకుడికి కూటమి పార్టీ అండదండాలున్నాయనే ధీమాతోనే అమ్మకాలకు అడ్డుఅదుపుల్లేకుండా పోయ్యాయని తెలుస్తోంది. ఏది ఎమైన గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు ఇలాగే కొనసాగితే ఈ ప్రభావం త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలల్లో కూటమి పార్టీలకు గండి పడే అవకాశాలున్నాయి.

**బెల్టు షాపుల విక్రయాలపై చర్యలు తీసుకుంటాం ః** గోరంట్ల గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలు సాగిస్తున్నారనే విషయంపై స్థానిక ఎక్సైజ్ సి.ఐ ఎం. మంజులను వివరణ కోరగా వీటిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు.

# నగల దుకాణం చోరీ కేసులో.. నిందితుల అరెస్టు..!

**: సొమ్ము రికవరీ చేసిన పోలీసులు**
**: అభినందించిన డి.ఎస్.పి**

**బనగానపల్లె ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** పట్టణంలోని పీర్ల చావిడి వద్ద ఉన్న శ్రీనివాస్ జువెలరీ అనే నగల దుకాణంలో ఈ నెల 7వ తేదీన జరిగిన చోరీ కేసులో పోలీసులు బుధవారం ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. సంఘటన జరిగిన రోజు షాపు యజమాని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసును నమోదు చేసుకున్న పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును చేదించి నిందితులను పట్టుకుని బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన పట్టణంలోని శ్రీనివాస జువెలరీ నగల దుకాణంలో జరిగిన చోరీ కేసులో ఆరుగురు నిందితులను బుధవారం సాయంత్రం పాణ్యం వద్ద మూతపడిన స్టీల్ ఫ్యాక్టరీ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు.



నిందితులంతా మైలార్ దేవరపల్లి రాజేంద్రనగర్ రంగారెడ్డి జిల్లాకు చెందిన వారని వారి పేర్లు వెల్లడిస్తూ మహమ్మద్ ఇమ్రాన్, షేక్ మహమ్మద్ ఇబ్రహీం సయ్యద్ సదుల్లా మహమ్మద్ ఇబ్రహీం మహమ్మద్ షేక్షావలి అలియాస్ బాతు బాలాజీ అను వీరిలో ఏ 1నిందితుడైన ఇమ్రాన్ గతంలో వెల్డింగ్ షాప్ లో పనిచేసేవాడని దీంతో షాపు యొక్క లాకర్ ను ను ఏ విధంగా గ్యాస్ కట్టర్ తో కట్ చేయవచ్చననేది బాగా తెలిసిన వాడని దొంగతనం జరిగిన రోజు వారు తెచ్చుకున్న కట్టరు గ్యాస్ సిలిండర్ తో షాప్ యొక్క లాకర్ను కట్ చేశారని దాంతో దుకాణాన్ని ఓపెన్ చేసి దుకాణంలో నగలు చోరీ చేసి తాము వచ్చిన బొలెరో వాహనంలో తిరిగి వెళ్లిపోయారని తెలిపారు. అయితే సాంకేతిక అంశాలతో ఈ కేసును చేదించినట్లు తెలిపారు. కేసు లో నిందితులతో పాటు వారి వాహనాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

**పోలీసులకు డిఎస్పి అభినందనలు :** పోలీసులు గంటల వ్యవధిలోని కేసును చేదించారని క్రైమ్ బ్రాంచ్ ఎస్సై సురేష్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు దుగ్గిరెడ్డి కల్పన కేసును చేదించి నిందితుల కోసం గాలింపు చేపట్టారని ఎట్టకేలకు నిందితులను ఈరోజు అరెస్టు చేశారని నిందితులు దుకాణంలో చోరీ చేసిన 18 తులాల బంగారు నగలు 8 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసు ను నాలుగు రోజుల వ్యవధిలోనే చేదించిన పోలీసులను అభినందిస్తున్నట్టు డిఎస్పి విలేకరుల సమావేశంలో తెలిపారు .

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు.. మెరుగైన ఏర్పాట్లు

**దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి : జిల్లా కలెక్టర్**

**శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు.నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్స్‌లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పి. రమేష్ నాయుడు, ఈవో ఎం. శ్రీనివాసరావు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే సమస్యల పై.. కేంద్ర మంత్రికు వినతిపత్రం సమర్పించిన ఎంపీ

**కర్నూలు ఫిబ్రవరి 11ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను ఎంపీ బస్తిపాటి నాగరాజు కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన, ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి సమస్యల పై వినతి పత్రం సమర్పించారు..ఈ సందర్భంగా కర్నూలు నుంచి విజయవాడ మీదుగా విశాఖపట్నం వరకు కొత్త రైలు సర్వీసులను ప్రవేశపెట్టడం తో పాటు, విశాఖపట్నం నుంచి మహబూబ్ నగర్ వరకు ఉన్న ఎస్.ఎఫ్ రైలును కర్నూలు వరకు పొడగించాలని, ప్రమాదకర స్థితికి చేరుకుంటున్న ఆదోని పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కి మరమ్మత్తులు చేయించాలని , లేదా కొత్త బ్రిడ్జి ని ఏర్పాటు చేయాలని, మద్దికెర వద్ద రైల్వే హాల్ట్ మరియు స్టాప్ లను నిలిపివేసిన యశ్వంత్ పూర్, అమరావతి, విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి నిలిపేలా చూడాలని మంత్రిని ఎంపీ కోరారు. సమస్యల పై సానుకూలంగా స్పందించిన మంత్రి అశ్విని వైష్ణవ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు..



# వలస బాటలో.. పల్లె ప్రజలు..!

**: పిడికెడు అన్నం కోసం దూర ప్రాంతాలకు..**
**: కడుపునింపని ఉపాధి పథకం**
**: వలసలను ఆపలేని ఉపాధి పనులు**
**: భార్య, పిల్లలతో కలిసి వెళుతున్న జనం**

**ప్యాపిలి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** సంఘజీవిగా జీవిస్తున్న మనిషికి బతుకు భారంగా మారుతోంది. సమాజంలో జీవించడం మానవునికి గగనంగా మారింది. బతుకుతెరువు కోసం పడరాని పాటలు పడుతున్న జానెడు పొట్ట నిండని పరిస్థితి నెలకొంది. కూటికోసం కోటి తిప్పలు అన్న రీతిలో మనిషి జీవితం మారింది. గ్రామాలలో పనులు లేక దూరప్రాంతాలకు ప్రజలు వలస బాట పడుతున్నారు. కడుపు నింపుకోవడం కోసం భార్య పిల్లలతో సహా వలసలు వెళుతున్నారు. తినడానికి తిండి లేక జీవనోపాధి కోసం పట్నాల వైపు పల్లెవాసులు పరుగులు పెడుతున్నారు. చేసిన అప్పులు తీర్చలేక చేయడానికి పనులు లేక ఉపవాసాలు ఉండలేక పట్టణాలకు వలసలు వెళ్ళిపోతున్నారు. ఉపాధి కోసం వలసలు వెళ్లడం వల్ల నిర్మానుషంగా బారిన పల్లె సీమలపై



ప్రభాతవార్త ప్రత్యేక కథనం. మండలంలోని పలు గ్రామాలలో ప్రజలు వలసలు వెళ్లడంతో పల్లెలు ఖాళీ అవుతున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎం జి రామ్ ఉపాధి హామీ పథకంగా పేరు మార్పుతో ఏర్పడిన గందరగోళం వల్ల పల్లెసీమలలో పనులు నిలిచిపోయాయి. దీనితో జానెడు పొట్టకు గుక్కెడు మెతుకుల కోసం గుంటూరు విజయవాడ వినుకొండ కడప ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు. తట్టబుట్ట సర్దుకుని భార్య పిల్లలతో సహా కుటుంబం అంతా తరలి వెళ్తున్నారు. ప్రభుత్వం ఉపాధి పనులు నిలిపి వేయడం వల్ల పనులు లేక జీవనోపాధి కోసం దూర ప్రాంతాలకు వెళుతున్నామని వలస కూలీలు చెప్పున్నారు. పిల్లల బడి చదువులు, అప్పులు భారమైన గాని వలసలకు వెళ్లాల్సిన వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో కరువు పనులు చేయకపోతే తమ బతుకులు చాలా భారంగా మారుతాయని వాపోతున్నారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది తలుపులకు తాళం వేసుకొని వలసలకు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని గ్రామాల ప్రజలు ఆవేదన చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించే పల్లె ప్రజలకు పనులు కల్పించి వలసలు వెళ్లకుండ చర్యలు తీసుకోవాలని పల్లె వాసులు కోరారు..

# భక్తులతో గౌరవంగా మాట్లాడాలి : జిల్లా ఎస్పీ

**: డ్యూటీ ప్రదేశంలో అప్రమత్తంగా ఉండాలి**
**: సాయుధ బలగాల సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ**

**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** శ్రీశైల మహా పుణ్య క్షేత్రంలో జరుగుచున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులతో గౌరవంగా మాట్లాడాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా బందోబస్తు విధులకు స్పెషల్ పార్టీ, ఆర్మ్డు రిజర్వు సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు సిబ్బంది కర్నూలు, నంద్యాల అన్నమయ్య మొదలగు జిల్లాల నుండి సుమారు 180 మంది సాయుధ బలగాల సిబ్బందికి జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో శివదీక్ష ధరించిన భక్తులకు సుధూర ప్రాంతాల నుండి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రయాణించి దైవదర్శనానికి రావడం జరుగుతుందని కావున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా గౌరవప్రధంగా మాట్లాడుతూ వారు వెళ్ళవలసిన మార్గాల వైపు క్రమశిక్షణతో వెళ్లి దర్శనం చేసుకునే విధంగా దిశా నిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, శ్రీశైలం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జీవన్ గంగానాథ్ బాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ మరియు బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.



# అఖిల భారత సమ్మె కారణంగా.. బందు

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**
రైతుసోదరులకు తెలియజేయడ మేమనగా, సెంటర్ అఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) వారు అఖిల భారత సమ్మె కు పిలుపు ఇవ్వడం జరిగినది. కావున తేది: 12.02.2026 న మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తులు క్రయ విక్రయాలు జరగవని రైతు సోదరులకు తెలియజేయడమైనది. మరల తేది: 13.02.2026న యదావిధిగా వ్యవసాయ ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరుగుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు.



# సామాన్య భక్తులకు పెద్దపీట

– ఆర్డీఓ

**మహానంది, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసే సామాన్య భక్తులకు పెద్ద పీట వేయనున్నట్లు ఆర్డీవో విశ్వనాథ్ తెలిపారు. బుధవారం మహానందిలోని పోచా బ్రహ్మానందరెడ్డి విశ్రాంతి భవనంలో మహానంది దేవస్థానం ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో రెండవ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఆర్డీవోతోపాటు నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఎస్పీ మందా జావలిలతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటీ అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డీఎస్పీ జావలి మాట్లాడుతూ వందమంది పోలీస్‌సిబ్బందితో ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిఘా ఉంచుతామని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్యపనులు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్లలో భక్తులకు మంచినీరు. బిస్కెట్లు, పాలు అంది స్తామని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తామన్నారు.



అలాగే ఉచిత ప్రసాదం అందిస్తామన్నారు. ఆర్డీవో ఆదేశాల ప్రకారం లింగోద్భవ సమయంలో ముందస్తుగా నిర్ణయించిన వారిని మాత్రమే అనుమతిస్తా మన్నారు. విఐపి దర్శనలు రద్దుచేస్తామన్నారు. భక్తుల కోసం ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో వుంచుకొని ప్రసాదాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు, తహశీల్దార్ రమాదేవి, ఎంపీడివో మహమ్మద్ దౌలా, ఇంటలిజెన్సీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సిఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, విద్యుత్ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్వో హైమావతి, సూపరింటెడెంట్ శశిధర్‌రెడ్డి, నీలకంటేశ్వర్‌రాజు, సుబ్బారెడ్డి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివమాల..పరమేశ్వరుడి లీల..!

**(మొదటి పేజీ తరువాయి ) : అన్నదాన సత్రాలు ఏర్పాటు:** ఇరుముడితో శివక్షేత్రాలకు పాదయాత్రగా వెళ్లే స్వాములు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే ఇబ్బందులు తప్పవని గురుస్వాములు సూచిస్తున్నారు. శ్రీశైలానికి పాదయాత్ర చేపట్టిన శివస్వాములకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దాతలు, అక్కడక్కడ అవసరమైన చోట అల్పాహార కేంద్రాలు, అన్నదాన సత్రాలు, మంచినీటి సౌకర్యం కల్పించారు. స్వాములకు సేవచేసే భాగ్యం దక్కుతుందని, పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, సేవచేసే మనసున్న మహారాజులు ముందుకు వస్తున్నారు. స్వాములు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఈ అవకాశాలను అందిపుచ్చుకుని మల్లన్న దర్శనానికి వెళ్లనున్నారు..

**దీక్షా ఇరుముడి ఇలా సిద్ధం చేసుకోవాలి :** శివ దీక్ష అనంతరం మాల విరమణ చేసేందుకు సిద్ధమయ్యే శివస్వాములు జ్యోతి ఇరుముడితో వెళ్లాలి.. జ్యోతి ఇరుముడిలో తేనే, నెయ్యి, పంచదార, చందనపు పొడి, విభూతి, కుంకుమ, బియ్యం, కొబ్బరికాయలు, అగరుబత్తులు, బిల్వదళం, రూ.11లతో గురుస్వామి వద్దకు చేరి జ్యోతిర్ముడిని కట్టుకొని ప్రసిద్ధ శివక్షేత్రాలను దర్శించి మాల విరమణ చేయాలని ప్రముఖ శివ గురుస్వామి నాగరాజుస్వామి సూచించారు.

**పాదయాత్రలో పాటించాల్సిన నియమాలు:** శివస్వాములు పాదయాత్రలు చేసేటప్పుడు పాటించాల్సిన విషయాలను ఇలా చెపుతున్నారు..గురుస్వాములు చెపిన నియమాలను పాటించాలి..గురుస్వామి వెంట అందరూ కలసి వెళ్లాలి.. రాత్రి సమయంలో వెళ్లేప్పుడు చేతిలో కర్ర, టార్చిలైటును ఉపయోగించాలి..

**కొండలు ఎక్కే సమయంలో పది నిమిషాల కొకసారి విశ్రాంతి తీసుకోవాలి..**

మార్గ మధ్యంలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకేంద్రాల వద్ద ఎప్పటికప్పుడు తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవాలి.. కాళ్ల నొప్పులు, వాపులు, జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురైతే దారిలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉచితంగా అందించే మందులు వాడాలి..తమ వెంట మంచినీటి డబ్బాలను అందుబాటులో ఉంచుకోవాలి..వీటితో పాటు పూర్తి స్థాయిలో పరిపూర్ణమైన వ్యక్తిగా ఉంటూ జాగ్రతలు కచ్చితంగా పాటించాలి..

## పెట్రోల్ బంకును ప్రారంభించిన మాండ్ర శివానందరెడ్డి

**పాములపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పాములపాడు మండలం జూటూరు గ్రామ సమీపంలోని నేషనల్ హైవే ప్రక్కనున్న పెట్రోల్‌బంకును నంద్యాల పార్లమెంటు టీడీపీ ఇంచార్జీ మాండ్ర శివానందరెడ్డి బుధవారం ప్రారంభించారు. బనకచర్ల గ్రామానికి చెందిన రత్నమయ్య పెట్రోల్ బంకు ప్రారంభోత్సవ



ఆహ్వానం మేరకు మాండ్ర శివానందరెడ్డి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు.టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రవీంద్రనాథ్‌రెడ్డి, టీడీపీ నాయకులు తిమ్మారెడ్డి, హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు,సొసైటి చైర్మన్లు గోవిందు,లక్ష్మీకాంత్‌రెడ్డి,నాయకులు సురేష్, మధుసూధన్‌రావు, కృష్ణయ్య, ఉపేంద్ర, భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి సహకరిస్తాం

**నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధిః** నంద్యాలలో బాక్సింగ్ క్రీడ అభివృద్ధికి సహకరిస్తామని క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించిన నంద్యాల జిల్లా క్రీడాకారులను ప్రోత్సహించి సహకారం అందజేస్తాని జిల్లా




బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డా.రవికృష్ణ పేర్కొన్నారు. తెలంగాన బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి మొదటివారంలో నిర్వహించిన జాతీయస్థాయి ఓపెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల జిల్లా క్రీడాకారులు పాల్గొని 15 పతకాలు సాధించారు. వీరు అవుకు మదర్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ఈసందర్భంగా నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర సంఘం కార్యవర్గ సభ్యుడు ఫయాజ్ ఆధ్వర్యంలో మధుమణి సమావేశబవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో డా.జి రవికృష్ణ, కళారాధన అధ్యక్షులు మధుసూదన్‌రావులు అతిథులుగా పాల్గొని విజేతలను, కోచ్‌లు ఫయాజ్, చంద్రప్రసాద్, మదర్‌మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళిమోహన్‌లను శాలువలతో సత్కరించారు. డాక్టర్ మధుసూదన్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం చాల అవసరమని తద్వారా మనసిక వికాస శారీరక దారుఢ్యం ఆత్మవిశ్వాసం పెరుగుతాయన్నారు.

## దామోదరం సంజీవయ్య జయంతిని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలి

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత దామోదరం సంజీవయ్య జయంతిని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించాలని బీటీఏ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు జిల్లా విద్యాశాఖాధికారికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఏఐసీసీ అధ్యక్షులు, కర్నూలు జిల్లా వాసి అయిన దామోదరం సంజీవయ్య 105వ




జయంతిని అన్ని పాఠశాలల్లో నిర్వహించాలన్నారు. దేశానికి, రాష్ట్రానికి వివిధ హోదాల్లో చేసినసేవలను, ఆయన ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ కార్యక్రమాలను భావితరాలకు తెలిసేవిధంగా వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించాలన్నారు. బహుజన టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రామశేషయ్య పాల్గొన్నారు.

## ఈనెల 20లోపు పంట ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

**పాములపాడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** రైతులు ఈనెల 20లోపు రబీపంట ఈక్రాప్‌నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలో 23,544ఎకరాల్లో పంట వేశారని ఇప్పటి వరకు 18,516 ఎకరాలకు పంట నమోదు చేయడం జరిగిందని మిగిలినరైతులు ఈనెల 20లోపు పంట నమోదుచేసుకోవాలని కోరారు.పీఎంకిసాన్ కొరకు రైతులు ఐడి జనరేట్‌చేసుకోవాలని తెలిపారు.ఐడి జనరేట్ చేసుకోనివారు త్వరగా చేసుకోవాలన్నారు.



## అరటి తోటలో దొంగలు పడ్డారు

**మహానంది, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బొగ్గు రమేష్ అరటి తోటలో ఉన్న గెలలను గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లినట్లు బాధితుడు బుధవారం తెలిపారు. గత రెండు రోజుల క్రితం తనపొలంలో దాదాపు 70 నుండి 100 అరటి గెలలను తీసుకెళ్లారని తెలిపారు. జమాలయ్య దర్గా ప్రాంతంలో ఉన్న అరటితోటల్లో గత కొంతకాలంగా అరటి గెలలు దొంగలు ఎత్తుకెళ్తితున్నారని రైతులు వాపోతున్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియకు ఓటర్లు సహకరించాలి

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః**

భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్-సర్) ప్రక్రియకు ఓటర్లు సహకరించాలని ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై నియోజకవర్గ బిఎల్‌వోలతో టెలికాన ఫ్రరెన్స్ నిర్వహించి ప్రీ ఇంటెన్సివ్ రివిజన్ సర్వే పురోగతిని పరిశీలించారు. దిగువన ఉన్న పోలింగ్ కేంద్రాల పనితీరు అసంతృప్తి వ్యక్తం చేస్తు సర్వేను వేగవంతం చేయాలని అదేశించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు మైకు ప్రకటనలు, బ్యానర్ల ద్వారా ఇప్పటికే చర్యలు తీసుకున్నామని తెలిపారు. అర్హులైన ప్రతిపౌరుడి పేరు ఓటరుజాబితాలో నమోదుకావాలని అదేశించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి అయిన యువత ఓటు నమోదుచేసుకోవాలని కోరారు. బిఎల్ఓలు ఇంటివచ్చినప్పుడు అధార్‌కార్డు, గుర్తింపు కార్డు, చిరునామ ధృవీకరణ గుర్తింపు పత్రాలు సిద్దంగా ఉంచాలని తెలిపారు. కచ్చితమైన ఓటరు జాబితా న్యాయమైన ఎన్నికలకు పునాదిగా నిలుస్తుందని చెప్పారు.

## రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్‌లు

– ఏఓ పవన్‌కుమార్

**గడివేముల, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త ;** క్యాబ్ బుక్ చేసుకున్నంత సులభంగా రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్లు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పవన్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన డ్రోన్ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. డ్రోన్ సేవలతో పురుగు మందులు,



ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ భూములపై చల్లుకునే సౌకర్యం ఉందన్నారు. దీనివల్ల సమయం,కూలీల వ్యయం గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు ప్లే స్టోర్లఓ అందుబాటులో ఉన్న యుబరైజేషన్ యాప్ కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ ద్వారా డ్రోన్ సేవలను పొందవచ్చన్నారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్‌లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలు ఉందన్నారు. రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి గ్రామంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులందరూ తప్పకుండా విశిష్ట నంబర్ కోసం మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రాల్లో లేదా సీఎస్‌సీ సెంటర్స్‌ను సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. బిలకలగూడూరు గ్రామంలో కిసాన్ డ్రోన్ యాప్ రిజిస్ట్రేషన్ కార్యక్రమమంలో ఏఓ, వ్యవసాయ అధికారులు విజయ రాజు, వీఏఏ, రైతులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సొసైటీ డే కార్యక్రమం

**గడివేముల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో సొసైటీ డే కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఈఓ పి.జనార్ధన్‌రెడ్డి, ఉర్దూ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ అస్మొద్దీన్, ఎస్ఐ సి.నాగార్జున రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, ఏఓ ఎంబీఎన్ రాఘవేంద్రరావు వేదికను అలంకరించారు. ఈ సందర్భంగా డీఈఓ పి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మన జీవితంలో మనం ఎదుగుతున్నామంటే దానికి కారణం ఈ సమాజమేనని, కానీ ఎదిగిన తర్వాత సమాజానికి మనం ఏమి తిరిగిస్తున్నామనే





ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనం చిన్నగా మొదలుపెట్టిన మార్పు రేపు గొప్ప సత్పలితాలను ఇస్తుందని, మన బాధ్యతలను సక్రమంగా నిర్వహించడమే మనం సమాజానికి ఇచ్చే గౌరవమని తెలియజేశారు. అనంతరం ఉర్దూ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.అస్మద్దీన్ మాట్లాడుతూ సమాజంలో విద్య వల్ల మనకు జ్ఞానం, నైపుణ్యం, ఆత్మ విశ్వాసం, జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తాయన్నారు. మంచి విద్య మంచి భావితరానికి పునాది అని సూచించారు. ఎస్ఐ. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ నీ గురించి పది మంది గొప్పగా చెప్పుకోవాలంటే నువ్వు వంద మంది గొప్పవాళ్ల గురించి తెలుసుకోవాలని సూచించారు. సమాజంలో గౌరవమైన వృత్తుల్లో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, సమాజంలో అన్ని రకాల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తిని తెలియజేశారు. పాంఠాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు మాట్లాడుతూ సమాజం అంటే కేవలం వ్యక్తుల సమూహం కాదని, అది పరస్పర సహాయం, ప్రేమ, బంధాల సమ్మేళనం, సమాజంలో సేవకు ప్రాధాన్యత ఇస్తూ కులమతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఆరోగ్యకరమైన అభివృద్ధి చెందిన సమాజాన్ని నిర్మించడమే మన అందరి లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ప్రదర్శనలు పలువురిని అలంరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 13న చేపట్టే జిల్లా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**హొళగుంద, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు, ఐఆర్ మంజూరు, బకాయిల చెల్లింపు, సీపీఎస్ రద్దు తదితర ప్రభుత్వ మేనిఫెస్టో హామీల అమలు కోరుతూ ఎస్టీయూ ఈనెల 13న చేపట్టే జిల్లా కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని ఎస్టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శరణబసప్ప, డి.పాండురంగ పిలుపు




నిచ్చారు. బుధవారం వారు వాల్ పోస్టర్లను విడుదల చేస్తూ మాట్లాడారు. కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఎస్టీయూ ధర్నా కార్యక్రమానికి ఎస్టీయూ రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు, అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే ఏర్పాటు ఏసి 30 శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. 2004 సెప్టెంబర్ 1 కంటే ఉందు నోటిఫికేషనన ద్వారా నియామకమైన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతర శాఖల ఉద్యోగులకు ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కె.ఆర్.నాగరాజుశెట్టి, మండల ఆర్థిక కార్యదర్శి కె.శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్లు వై.వెంకటేష్, ఎం.ధనుంజయ, ఎన్.ఈరన్న, శేఖరప్ప, మండల నాయకులు హనుమంతప్ప, గాదిలింగప్ప, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## నేలబెలంలో ఎంపీడివో దస్తగిరి బాబు ప్రత్యేక పూజలు

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లసమీపంలో ఉన్న నేలబెలంలో బుధవారం కొలిమిగుండ్ల ఎంపీడివో దస్తగిరి బాబు బందార్లపల్లె దగ్గరలో ఉన్న మల్లేశ్వరస్వామికి ఎంపీడివో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయన వెంట డిప్యూటి ఎంపీడివో చంద్రమౌళి గౌడ్, బందార్ల పల్లె



గ్రామ కార్యదర్శి దివాకర్, ఆలయ మెయిటెన్స్ రఘు ఎంపీడివోకు సన్మానం నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఓబీసీ మోర్చా నంద్యాల జిల్లా ఇంచార్జీగా శ్రీరాములు యాదవ్

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** సమాజసేవలో నిరంతరం గత 17 సంవత్సరాలుగా వివిధ సంఘాల్లో చురుగ్గా పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీరాములు యాదవ్ గత రెండు సంవత్సరాలుగా బిజెపిలో జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగుతునా న్రు. బిజెపి పార్టీ నూతనంగా దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఎన్నుకున్న సందర్భంలో నంద్యాల జిల్లా ఓబీసీ మోర్చా ఇంచార్జీగా శ్రీరాములు యాదవ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సాంస్కృతి సాంప్రదాయాలు, మానవత విలువలను మానతాభివద్ధి కోసమే బిజెపి పనిచేస్తుందని అందులో భాగంగా ఓబిసిల అభివృద్ధికి బిజెపి పెద్ద పీట వేస్తున్న తరుణంలో ఈబాధ్యతలు అప్పగించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పదవులు ఇవ్వడం అంటే ఒక అలంకరణ ప్రాయం కాదు, బాధ్యత అన్నారు. సామాన్యులు రాజకీయంగా ఎదగడం ఒక బిజెపిలోనే సాధ్యమని తెలిపారు. నరేంద్రమోడీ ప్రభుత్వం భారత్‌లో ఉన్న చివరి పేదవాడి వరకు సంక్షేమ పథకాలు ఫలితాలు అందేదిశగా ఉద్యమిస్తుందన్నారు. నాకు ఈ బాధ్యతలు ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎంఈవోకు సన్మానం

**చాగలమర్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః**

చాగలమర్రి మండల నూతన ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన శేషశయనారెడ్డికి ఘనసన్మానం లభించింది. బుధవారం చాగలమర్రి పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో చైతన్యభారతి ఇంగ్లీష మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈకార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్ చంద్రమౌళి, హెచ్‌ఎం మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

## ఒక్కరోజే II మందికి పురుడు పోసిన పురుషోత్తముడు..

: ఏకదాటిగా ఒక్కడే ఇంత మందికి అలుపెరగకుండా సురక్షితంగా పురుడు పోసాడు..
: నెలకు సుమారు 200 నుండి 250 వరకు కాన్పులు చేస్తున్న రాఘవేంద్ర..
: ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు సురక్షితమంటున్న అధికారులు..

**కోసిగి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మహిళ జీవితంలో వివాహం అనేది ఒక వరం అయితే..అందులో గర్భం దాల్చడం మరో వరం.. అంతేకాక గర్భం దాల్చిన తరువాత కాన్పు విషయంలో మహిళా ఆందోళన పడడం సహజం.. కానీ కోసిగి ప్రభుత్వ ఆసుపత్రిలో



కాన్పు అంటేనే సురక్షితమని పలువురు అభినందిస్తున్నారు..ముఖ్యంగా అలసట లేని విధంగా ఒక్కడే పది నుండి 15 వరకు పురుడు పోస్తున్న రాఘవేంద్ర అనే మగ స్టాఫ్ నర్సు బుధవారం ఒక్క రోజే కాన్పులను సురక్షితంగా చేసారు.. కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వర్తిస్తున్న రాఘవేంద్ర అనే వ్యక్తి ఎంత కష్టకాన్పులైన సురక్షితంగా పురుడు పోయడంలో దిట్టగా, అతని చేయి తగిలితే కాన్పులు సులభంగా అవుతాయని కోసిగితో పాటు చుట్టు ప్రాంతాల మహిళలు ఆయనను అభినందిస్తునా న్రు..ఇటీవల కవలలకు సురక్షితంగా పురుగు



పోసి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు..జిల్లా స్థాయిలో మారుమూల ప్రాంతమైన కోసిగి ఆసుపత్రిలో ఇలా కాన్పులు సురక్షితంగా జరుగుతుండడంతో జిల్లా అధికారులు రాఘవేంద్రను అభినందిస్తున్నారు.. ఇక కాన్పులకు నిలయమైన కోసిగిలో ఆయన చేసే వైద్య సేవలు అమోఘం.. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో వచ్చిన నిండు గర్భిణీల పట్ల ఎలాంటి అసహనం వ్యక్తం చేయకుండా వారిని ఆసుపత్రిలో చేర్చుకుని పురుడు పోస్తున్న ఈయన పట్ల కోసిగి మహిళలు, గర్భిణీల తల్లిదండ్రులు కూడా ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ ఆసుపత్రిలో నెలకు 200ల నుండి 250 వరకు కూడా కాన్పులు జరుగుతునన్నాయి.. అందుకే కోసిగి చుట్టుఉన్న పలు ప్రాంతాల ప్రజలు కోసిగి ఆసుపత్రినే ఆశ్రయిస్తున్నారు..ఇక పురుడు సురక్షితంగా జరిగిన తరువాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంబులెన్సులో వారి వారి స్వస్థలాలకు చేర్చుతుండడంతో అందరు కూడా ఈ ఆసుపత్రిపైనే ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది..

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు కుట్టుమిషన్లు

**అవుకు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** అవుకు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థినిల నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు పాఠశాలకు మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ కుట్టు మిషన్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బీసీ



ఇందిరమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వృత్తి విద్య నైపుణ్యాలను అలవర్చుకోవడం వల్ల బాలికలకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు లబిస్తాయన్నారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థినిల భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తు ఈ విరాళాన్ని అందించిన బీసీ ఇందిరమ్మకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌ఎం మల్లీశ్వరీ, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, రాధిక, నాగలక్ష్మి, పుష్పావతి, సుధారాణి, యమున బాయి, రాజశేఖర్ శర్మ, ప్రత్యూష, లక్ష్మీదేవి, ఎంఈవో వెంకటేశ్వం రెడ్డి, చల్లా విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వందశాతం పన్నులు వసూలు చేయాలి

**చాగలమర్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** ఇంటి పన్నులు ఈనెల 15లోపు వందశాతం వసూలు చేయాలని జిల్లా డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి శివారెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంపీడివో కార్యాలయంలో ఎంపీడివో తాహెర్ ఉశేన్, జీఎస్‌డబ్ల్యుఎస్



డిప్యూటి ఎంపీడివో తారకేశ్వరీ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులు, జీఎంఎస్కేలలతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శులు అయా గ్రామాల్లో ఇంటిపన్నులు, ఇతర పన్నులను ఈనెల 15నాటికి వసూలు చేయాలని లేనిపక్షంలో చర్యలు తప్పవన్నారు. హోల్డ్‌లో ఉన్న సర్పంచ్ బ్యాంకు ఖాతాలను ఈకేవైసీ చేయించాలన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను దత్తత తీసుకున్నవారు రోజు హాజరుతీసుకొని విద్య నేర్పించి అక్షరాస్యులుగా చేయాలన్నారు. ఏకీకృత కుటుంబ సర్వేను త్వరగా పూర్తిచేయాలని కోరారు. పంచాయితీ కార్యదర్శులు, జీఎంఎస్కేలు, హెల్పర్‌సహాయకులు పాల్గొన్నారు.

## కాలేయవ్యాధి బాధితుడికి సహాయం

**చాగలమర్రి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్తః** కాలేయ వ్యాధితో బాధపడుతున్న బాధితుడికి టీడీపీ నాయకులు సహాయం అందజేశారు. పట్టణంలోని న్యూ బిల్డింగ్ కాలనీకి చెందిన పోరుమామిళ్ల సురేష్ గత కొంత కాలంగా కాలేయ సమస్యలతో



తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాడు చికిత్స చేయించుకునేందుకు ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు బలిజ సామాజిక వర్గానికి చెందిన వారు ఒకనెలకు సరిపడు మందులు బుధవారం ఉచితంగా మందులు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఏవరైన దాతలు ముందుకు వచ్చి సురేష్‌కు ఆర్థికసహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జట్టి నాగరాజు, అవుల ప్రతాప్, బి మురళి, జట్టి సుధాకర్, కుమార్, రమేష్, సాయి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాములపై లాఠీ చార్జి చేయడం తగదు

– వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** శ్రీశైల దేవస్థానంలో శివస్వాములపై లాఠీ చార్జ్ చేయడం అన్యాయమని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన స్థానిక స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.శ్రీశైలంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించకపోవడం దురదృష్టకర మన్నారు.సనాతనధర్మం గురించిమాట్లాడే కూటమి నాయకులు శ్రీశైలంలో జరిగిన సంఘటనకు సంబంధించి ఖండించకపోవడం దారుణమన్నారు. తిరుమల లడ్డు విషయంలో ఎటువంటి



కల్తీ జరగలేదని తగిన ఆధారాలతో నిరూపించినప్పటికీ రాజకీయం చేయడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఒకవైపు ప్రొఫెసర్ నాగేశ్వర్ ఈ విషయాలను మీడియా ముఖంగా ప్రజలకు వివరిస్తుంటే వారిని బెదిరిస్తూ ఫోన్ కాల్స్ రావడం కల్తీజరిగిందని ప్రచారం చేయాలని ఒత్తిడితేవడం క్షమించరాని నేరమన్నారు. బెదిరింపులకు గురి చేసిన వారిపై తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆడపిల్లల వివాహాలకు తాళిబొట్లు అందించిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి

– టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్‌కు సన్మానం

**హొళగుంద, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** హొళగుంద మండలంలో బుధవారం నిర్వహించిన సామూహిక వివాహ వేడుకల్లో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు ఆడ పిల్లల వివాహాలకు అవసరమైన తాళిబొట్లను స్వయంగా టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ అందించి తన సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. ఈ సేవా



కార్యక్రమానికి గానూ శివస్వాములు ఈబీజీ గోవింద్‌గౌడ్‌కు పూలహారం, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం పేద కుటుంబాల ఆడ పిల్లల వివాహాలకు తాళిబొట్లు అందించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. శివస్వామి మాటాల్డఉతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగాలని, దేవుడు ఈబీజీ గోవింద్‌కు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించారు. టీడీపీ సీనియర్ నాయకులు దీడి నాగప్ప, దీడి మల్లయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

## మీడియా ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

**కర్నూలు సిటీ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ;** కర్నూల్ లో జిల్లా టీడీపీ కార్యాలయం లో బుధవారం సాయంత్రం ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్.ఏపీఎంఫ్. 2026 డైరీని జిల్లా టీడీపీ అధ్యక్షరాలు గుడిసె కృష్ణమ్మ ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఏపీఎంఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.మద్దులేటి



జిల్లా కో.కన్వీనర్ అశ్వమే ధం పత్రిక ఎడిటర్ కె.రంగనాథ్ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ బుధవారపేట రా మాంజినేయులు జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నంది మధు కార్యాలయ కార్యదర్శి ఇందిరానగర్ రాజశేఖరరెడ్డి ఉపాధక్షు డు సోమిశెట్టి శ్రీకాంత్ తెలుగు యువత అధ్యక్షుడు అబ్బాస్ కార్పొరేటర్ శ్రీమతి సే ఖు జకీయ హుక్షర్, టిడిపి నాయకులు బంగారు పేట సురేష్, ఏ పీ యన్ జి వో సంఘము జిల్లా మాజీ నాయకులు బీసీ సంఘం సీనియర్ నేత శ్రీ.సూ గు రు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న వైద్యులు అనిల్‌కుమార్‌రెడ్డి

– 20 రోజుల చెంచు చిన్నారికి ఉచిత అపరేషన్ చేసిన వైనం



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** వైద్యోనారాయణో హరి అంటే దేవుడు భగవంతునితో సమానం అంటారు. అలాంటివైద్యులు బండిఆత్మకూరు మండల పరిధిలో పరమటూరు గ్రామంలోఉండడం విశేషం. పరమటూరు గ్రామానికి చెందిన వైద్యుల్ అనిల్‌కుమార్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకొని 20 రోజుల చెంచు చిన్నారికి అరుదైన శస్త్రచికిత్స ఉచితంగా చేసి ఆ కుటుంబంలో ఆనందం నింపారు. వివరాల్లోకి వెళ్లితో మండల పరిధిలోని నారపురెడ్డి కుంట చెంచు గూడెంకు చెందిన 20 రోజుల చెంచు చిన్నారికి వీపున అతిభయకరమైన చీము రక్తంతో కూడిన గడ్డ ఉండేది. చికిత్స కోసం తల్లిదండ్రులు నంద్యాలలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు తిరిగారు. ఈ అపరేషన్ చేయాలంటే ఒకటి నుంచి 2లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పడంతో నిరాశతో ఆ కుటుంబం ఇంటిదారి పట్టారు. ఇతరులతో సమాచారం తెలుసుకున్న ఆ గిరిజన కుటుంబం నంద్యాలలోని డాక్టర్ చిన్న పిల్లల ఆసుపత్రిని సంప్రదించారు. వెంటనే ఆసుపత్రి వైద్యులు డా.అనిల్‌కుమార్‌రెడ్డి పేదలకు వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఆసుపత్రి పెట్టడంతో ప్రమాదభరితంగా ఉన్న ఆ చిన్నారికి ఉచితంగా



అపరేషన్ చేసి చిన్నారికి ప్రాణం పోశాడు. ఈసందర్భంగా ఆ చెంచు దంపతులు డా.అనిల్ కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మె



**ఆదోని విద్య, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారత్ బంద్ ను పది కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జరుగుతుందని ఏఐటియుసి కర్నూలు జిల్లా అధ్యక్షులు కొర్రిపాటి అజయ్ బాబు తెలిపారు ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పది కార్మిక సంఘాలతో పాటు రైతు సంఘాలు ఈ సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా దాదాపు 30 కోట్ల మంది పాల్గొంటారని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు దాదాపు దేశవ్యాప్తంగా 600 జిల్లాల్లో ఈ సమ్మె ప్రభావం అధికంగా ఉంటుందని ఆయన అన్నారు కొన్ని రాష్ట్రాల్లో బంధు ప్రభావం అధికంగా ఉంటుందని దీనికి అన్ని రైతు సంఘాలు మద్దతు పలికాయని అన్నారు ఈ బందుకు విద్యార్థి యువజన సంఘాలు తమ సంపూర్ణ మద్దతును తెలిపాయని కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక చట్టాలను వెంటనే రద్దు చేయాలని ఈ కార్మిక చట్టాలు కార్మికుల జీవన విధానానికి తీవ్ర విఘాతం కలిగిస్తాయని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు అలాగే విత్తన బి ల్లు విద్యుత్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని నవరత్నాలలో ఒకటైన విశాఖ ఉక్కు ప్రైవేటుకలను మానుకోవాలని ఉపాధి హామీ పథకానికి కేంద్రం అధిక నిధులు విడుదల చేయాలని విదేశీ కార్పొరేట్ సంస్థలను దేశం నుండి పారద్రోలాలని అజయ్ బాబు డిమాండ్ చేశారు ఇప్పటికే ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల్లో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందని సమ్మెకు పూర్తి స్థాయిలో సన్నాహాలు పూర్తి అయినాయని ఆయన తెలిపారు.

## ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పోస్టర్లు విడుదల



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** బిజెపి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జిరామ్ జీ చట్టాన్ని తీసుకొచ్చింది దీనికి నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేపట్టే గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర కు సంబంధించిన పోస్టర్లను బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ రాజ్ హనుమంత్ రెడ్డి తదితరులు పోస్టర్లను విడుదల చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర చేపట్టడం జరుగుతుందని ఈ యాత్రకు ప్రజలంతా సహకరించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావాలన్నారు అలాగే ఉపాధి కూలీలకు కనీస వేతనం 600 ఇవ్వాలని ఏడాదిలో ప్రతి ఉపాధి కూలీకి150 రోజులు ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రాల పంచాయతీ అధికారాన్ని పునరుద్ధించాలన్నారు.

## హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి నందు గల న్యూ దయాగ్నొస్టిక్ బ్లాక్ నందుఈ సంవత్సరం కర్నూల్ జిల్లా నుంచి హజ్ యాత్ర నిమిత్తం మక్కా వెళ్లనున్న యాత్రికులకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. హజ్ యాత్రికులకు మెనింగోకోకల్ మరియు సీజనల్ ఇన్ఫ్లూయెంజా వ్యాక్సిన్లు వేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఉమా ఆధ్వర్యంలో వైద్య బృందం యాత్రికులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించారు. మొత్తం 155 మంది హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ హజ్ కమిటీ సభ్యులు శ్రీ మంసూర్ అలీఖాన్ స్థానిక హజ్ కమిటీ సభ్యులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి కార్యాలయ సిబ్బంది, వైద్యాధికారులు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాత్కాలికంగా ట్యాంకర్లతో నీటి సరఫరా



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని పింజరి కాలనీ వాసులకు టా ్యంకర్లతో తాగునీటిని సరఫరా చేసి అధికారులు తాత్కాలికంగా సమస్యను పరిష్కరించారు. బుదవారం ఉదయం మహిళలు నీటికోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎంపిడిఓ గోపిక ృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ నాగేంద్రబాబుల ఆధ్వర్యంలో సాయంత్రం నీటి వినియోగానికి రెండు ట్యాంకర్లతో, తాగునీటి కోసం మినరలు వాటర్‌ను కాలనీవాసులు సరఫరా చేశారు. ఎంపిడిఓ మాట్లాడుతూ త్వరలో కాలనీలో పైపులైన్ ఏర్పాటు చేసి శాశ్వతంగా నీటి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు.

## గ్రామ సేవకులకు పదోన్నతులు కల్పించాలి



**పెదకడబూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న అర్హులైన గ్రామ సేవకులకు వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించి, గ్రామ సేవకులకు వేతనాలు పెంచాలని గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం నాయకులు భీమన్న, రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఆర్ఐ జెర్మియా కు వినతిపత్రం అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ గ్రామ సేవకుల సమస్యలు పరిష్కరించలేదని విమర్శించారు సమస్యల పరిష్కారానికై దేశవ్యాప్తంగా నేల 12 తేదీన జరుగు సమ్మెలో గ్రామ సేవకులంతా పాల్గొనాలని వారు కోరారు. గ్రామ సేవకులు నాగప్ప మహాదేవ చిన్న నరసయ్య హైమావతి పెద్ద నరసయ్య పాల్గొన్నారు.

## 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– సీఐటీయూ మండల కార్యదర్శి కె.కృష్ణ పిలుపు



**హాలహర్వి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 12వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి కె.కృష్ణ పిలుపు నిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని మెదేహాల్ గ్రామంలో సీఐటీయూ బృందం పర్యటించింది. అలాగే గ్రామ ప్రజలకు, కార్మికులకు సమ్మెకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ సమ్మె ఆవశ్యకతను వివరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా ఈ పోరాటం సాగుతోందని సీఐటీయూ మండల కార్యదర్శి కె.కృష్ణ స్పష్టం చేశారు. కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలందరూ ఏకమై ఈ సమ్మెలో పాల్గొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నాయకులు కోరారు. రైతు సంఘం మండల కార్యదర్శి ధనుంజయ, సీఐటీయూ నాయకులు రంజాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి

– ఎంపీడీఓ వరలక్ష్మి

**హాలహర్వి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ;**

విద్యార్థులు ఇష్టపడి చదివి పది పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంపీడీఓ వరలక్ష్మి సూచించారు. బుధవారం మండలకేంద్రమైన హాలహర్విలోని కస్తూర్బా బాలికల పాఠశాలను ఆమె పరిశీలించారు. పాఠశాలలో డైలీ మెనూను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు, వసతులు తదితర అంశాలపై విద్యార్థినీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యం పెట్టుకోవాలన్నారు. పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థినీలకు ప్రాక్టికల్ పరీక్షల్లో ఎన్ని మార్కులు వచ్చాయన్న విషయాలను ఉపాధ్యాయులు, విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థినీలకు ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి మార్కులు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయినీలను ఆదేశించారు. బేవినహాల్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని స్వాతి గత మూడు నెలలుగా పాఠశాలకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న ఎంపీడీఓ వరలక్ష్మి, సదరు విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పించారు. చదువు పట్ల ఆ విద్యార్థికి అవగాహన కల్పించారు. బాగా చదివి పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, ఎస్ఓ పద్మావతి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు అధికారులు సహకరించాలి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా, కార్మికుల చట్టాల పరిరక్షణకై ఈనెల12న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెకు బ్యాంక్ అధికారులు సహకరించి మద్దతు తెలపాలని ఏఐటియుసి మండల నాయకులు కోరారు. వెల్దుర్తి పట్టణంలోని అన్ని బ్యాంకులకు బుధవారం వారు వెళ్లి సమ్మె పత్రాలను మేనేజర్లకు అందించారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో సైతం సిబ్బందికి ఈ సమ్మె పత్రాలను అందజేశారు. కార్మికులంతా ఏకమై ఈ సమ్మెలో పాల్గొనాలన్నారు.ఏఐటియుసి అనుబంధ సంఘాలన్నీ ఈ సమ్మెకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఏఐటియుసి మండల నాయకులు మాధవస్వామి, గిరి, అనిల్, బషీర్, వెంకటేష్, మాలిక్ పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో శివరాత్రి ఉత్సవాలపై సమావేశం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** బ్రహ్మగుండం లో ఈనెల15 నుంచి నిర్వహించనున్న బ్రహోత్స వాలను పురస్కరించుకొని బుధవారం సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. గ్రామపెద్దలు, అన్ని శాఖల అధికారులు,అర్చకులు,ఆయకట్టు వారితో కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని శివరాత్రి ఉత్సవాల ప్రత్యేకఅధికారి టి.హనుమంతరావు తెలిపారు. కళ్యాణం, రథోత్సవం, భక్తుల భద్రత తదితర అంశాలపై చర్చించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, ఉత్సవాల ప్రత్యేకఅధికారి టి.హనుమంతరావు, ఇఓ ఆంజనేయులు,ఇంచార్జ్ తహశీల్దార్ గురుస్వామిరెడ్డి,ఏఎస్సై బాలక్రిష్ణ,ఏఓ లలిత, ఇఓ లక్ష్మీనాథ్, ఆర్ఐ మంజుల, విఆర్ఓ పద్మ, లైన్‌మెన్ ఈరయ్యాఆచారి,ఆర్టీసి డోన్ డిపో సిబ్బంది కామేశం, పాల్గొన్నారు.

## శ్రీశైలంలో శివభక్తులపై పోలీసుల లాఠీచార్జ్ విచారకరం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** శ్రీశైలంలో శివభక్తులపై పోలీసులు లాఠాచార్జ్ చేయడం విచారకరమని వాల్మీకి ఎస్‌టి సాధన పోరాటకమిటీ జిల్లా అధ్యక్షులు వెంకటనాయుడు అన్నారు.స్థానిక సిద్దేశ్వర స్వామి ఆలయం ఆవరణలో బుధవారం ఆయన శివస్వాములతో కలిసి మాట్లాడారు.సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న సన్నివేశాలు తనను ఎంత గానో కలిచి వేశాయన్నారు. గుంపును నియంత్రించడానికి పోలీసులు ప్రయత్నించవచ్చు కాని భక్తులను లాఠీ లతో కొట్టడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ఇందుకు సంబంధించిన అధి.కారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నపిస్తున్నామన్నారు. ఆయనతో పాటు శివస్వాములు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసు అందజేత



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం రైతు మార్కెట్ యార్డులో సమ్మె నోటీసును అందించారు.వారు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.26 వేలు అందించాలన్నారు. పాత కార్మిక చట్టాలను అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పున:రుద్ధరించాలన్నారు. సీఐటీయూ పట్టణాధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, లక్ష్మన్న, ఏఐటీయూసీ కార్యదర్శి బి.వెంకన్న పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;** మద్యం సేవించి వాహనాలు నడిపిన కర్ణాటకకు చెందిన ప్రవీణ్‌కుమార్, ఆదోనికి చెందిన బెస్త శివకుమార్‌లకు ఆదోని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ లీలా సుభాష్ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఆదోని తాలూకా పోలీసులు బుధవారం తెలిపారు. ప్రవీణ్‌కుమార్‌కు 20 రోజులు జైలు శిక్ష, బెస్త శివకుమార్‌కు ఏడు రోజులు జైలు శిక్ష పడిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు. ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## లేగదూడల సంసరక్షణతోనే పశు సంపద వృద్ధి



**వెలుగోడు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** లేగ దూడల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధతో సంరక్షించినప్పుడే పశు సంపద వృద్ధి చెందుతుందని ఉమ్మడి జిల్లాల పశు గణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్.రాజశేఖర్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బోయరేవుల గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా లేగ దూడల ప్రదర్శనలు నిర్వహించారు. డాక్టర్ మాట్లాడుతు లేగ దూడలు పుట్టిన రెండు మూడు నెలలు పాటు పలు, పోషకాలు అంధించి సంరక్షించడం ద్వారా మరణాల శాతాన్ని తగ్గించి పశు సంపద వృద్ధి చేసుకోవచ్చుని తెలిపారు. లేగ దూడల లింగ నిర్ధారణ వీర్యం ద్వారా ఆడ పెయ్యిలు పుడతాయని అన్నారు. తద్వారా పశు సంపద పశు పోషకాలకు దయయం పెరుగుందన్నారు. వెలుగోడు ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వెంకటేశ్వర్లు మాట్లాడుతు పాడి రైతులు శాస్త్రీయ పద్ధతిలో లేగదూడలను పెంచడం ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చున్నారు.ఉద్యమ గర్భాధారణ ఇంజక్షన్లు రాయితీతో అంధిస్తున్నామని, పశుపోషకులు, సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. 63 లేగ దూడలు ప్రదర్శించినట్లు ఆయన తెలిపారు. మండల టిడిపి కన్వీనర్ శేషిరెడ్డి, గ్రామ సర్పంచ్ స్వామన్న, పశు వైద్యాధికరులు డా.అనూష, డా.జ్యోష్ణ, టిడిపి నాయకులు కలాం, రసూల్, సూర్యనారాయణరెడ్డి, పారా సిబ్బంది ఏహెచ్‌ఏలు, గోపాలమిత్రులు, రైతులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ సభను జయప్రదం చేయండి



**ఆస్పరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం హాల్వీ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ వి గ్రహ అవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీయస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వస్తూన్నారని అక్కడ జరిగే సభను జయప్రదం చేయాలని ఎమమ్మార్పీఎస్ ఆస్పరి మండల అధ్యక్షులు ఇంచార్జ్ కె.చిన్న సంజన్న, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు రామాంజనేయులు పిలుపు నిచ్చారు. బుధవారం ఆస్పరిలో గోడ పత్రికలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతు పద్మశ్రీ అవార్డు పొందిన మొదటిసారీ జిల్లాకు వస్తూన్నారని కావున ఎమ్మార్పీఎస్ మరియు అనుభంధ సంఘాల నాయకత్వం, మండల నాయకత ్వం, గ్రామ స్థాయి నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. పులి, కరుణాకకర్, పరమేష్, హుస్సేన్, తాయన్న, నాగన్న, మల్లేష్, పెద్దయ్య, రంగన్న పాల్గొన్నారు.

## 14 నుంచి శ్రీపక్కీరప్ప తాత నూతన రథోత్సవం





**ఆస్పరి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో శ్రీపక్కీరప్ప తాత నూతన రథోత్సవం ఉత్సవాలను ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్నట్లు భక్త బృందం, గ్రామ పెద్దలు తెలిపారు. 14న ఉదయం 8 గంటలకు స్వస్థి శ్రీ నామ సంవత్సరం మాఘమాస బహుళ ద్వాశీల శనివారం గంగపూజ, మహగణపతి పూజ, 8.30 కి పుణ్యాహావచనము, కంకణదారణ.మాతృకాలం పూజ, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమం ఉంటాయన్నారు. 15న ఉదయం 6 గంటలకు నంది విగ్రహా పాత్ర పిచ్చోహాము, నవగ్రహోమము, నందీశ్వర తంత్రస్థాపన,రుద్రహోమము, ప్రతిష్ట హోమము, రతంగ దేవతమూర్తుల మంత్రు మోహము, కుష్మాండబలి, పూర్ణాహుతి తీర్థ ప్రసాదాలు వినియోగం,సాయంత్రం 4 గంటలకు రథ సంప్రోక్షణము, 16న 10.25 రథాచారణము, కుసుమండపల్లి అష్ట దాక్పాల్ప బలి, 10.50 గ్రామ రోహితులు రామప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో గ్రామ భక్తుల మేత తులాభార కార్యాక్రమం నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం 5.30కి నూతన రథోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

## సార్వత్రిక సమ్మెకు ఏపీఎన్జీవోస్ సంఘం మద్దతు



**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ సంఘీబావం లో బాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయం లో ప్రదర్శనలు నిర్వహిస్తామని ఏపీఎన్జీవోస్ తాలుకా అధ్యక్ష కార్యదర్శిలు రాముడు, సత్యనారాయణ తెలిపారు. బుదవారం స్తానిక కార్యాలయంలో వారు మాట్లాడుతు ప్రధాన కార్మీకుల చట్టాల రద్దు, వేతన సవరణ, పిఎఫ్ఆర్‌డిఏ చట్టం రద్దు, పెండింగ్ బకాయిలు చెల్లింపు కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ,పెన్సనర్లకు అదనపు క్వాంటమ్, సిపిఎస్ ఉద్యోగుల కోసం మెమో–57 అమలు వంటి సమస్యల పరిష్కారం కోసం సార్వత్రిక సమ్మెకు మద్దతు ఇవ్వడం జరుగుతుందని కావున ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మీక, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు రాజశేఖర్, ప్రవీణ్, వెంకట్,లత పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీలో శ్రీవాణి విద్యార్థినికి జాతీయ పురస్కారం



**నందికొట్కూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని జే.తేజస్విని 8వ తరగతి, మరియు ఉపాధ్యాయురాలు డి.హారిక చిత్రలేఖన పోటీలో అత్యంత ప్రతిభ కనపరచి జాతీయ పురస్కారాలకు ఎంపిక అయ్యారు. విద్యార్థిని తన సృజనాత్మకతతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందగా ఆమె మార్గదర్శకులుగా చేసిన ఉపాధ్యాయురాలు కూడా ప్రతిష్టాత్మకంగా పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో బుధవారం పాఠశాల డైరెక్టర్ హానుమంతరావు వారిని అభినంధించారు. విద్యార్థులు చదువులోనే కాదు ఇలాంటి చిత్రలేఖన లో ప్రతిభ కనపరిచి పుష్కార అవార్డులు అందుకోవడం గర్వకారణమని ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, పాఠశాల ఇన్‌చార్జ్ విజయకుమార్ పాల్గొన్నారు.

## క్యాన్సర్, లెప్రసీ వ్యాధులపై అవగాహన సదస్సు



**పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** స్తానిక కస్తూర్భా పాఠశాల నందు విద్యార్థినీలకు క్యాన్సర్ మరియు లెప్రసీ వ్యాధులపై వైద్య అధికారి డాక్టర్. సుజాత అవగాహన సదస్సు నిర్వ హించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ మాట్లాడుతు కొత్తగా వస్తున్న క్యాన్సర్ వ్యాక్సిన్ 14 సంవత్సరాల తర్వాత 16 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు మాత్రమే వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని, ఇది భవిషత్తులో స్త్రీలకు వచ్చు క్యాన్సర్ వ్యాధుల నుంచి బయటపడవచ్చని ఆమె తెలిపారు. అదే విధంగా శరీరం పైన ఎటువంటి తెల్ల మచ్చలు కానీ గోధుమ వర్ణం గల మచ్చలు ఉన్నట్లు అయితే వెంటనే ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు తెలియజేయాలని, అటువంటి వారిపై సరి అయిన వైద్యం తీసుకుంటే వ్యాదుల నుంచి బయటపడవచ్చున్నారు. వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు ప్రకాష్, వరలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి ప్రసాదంపై నీచ రాజకీయాలు మానుకోవాలి



**తుగ్గలి, ఫి బ్రవరి 11, ప్రభాతవార్త :** శ్రీవారి లడ్డు ప్రసాదం పై కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలు మానుకోవాలని వైయస్సార్‌సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నాగేష్ యాదవ్, మండల అధ ్యక్షుడు అట్ల గోపాల్‌రెడ్డిలు అనా ్నరు.. బుధవారం తుగ్గలిలోని శ్రీనివాసరెడ్డి స్వగృహంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వ హాయంలో కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీచ రాజకీయాల కోసం దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలపలేదని సిట్ అధికారులు స్పష్టంగా నివేదికలు ఇచ్చిందని అయినా కూటమి ప్రభుత్వం శ్రీవారి లడ్డుపై చేసిన ఆరోపణలను కప్పిపుచ్చుకునేందుకు జంతువుల కొవ్వు కాదు భాత్రూంలలో శుభ్రం చేసే కెమికల్స్‌ను ఉపయోగించారని మరో పచ్చి అబద్దాన్ని చెప్పి భక్తుల మనోభావాలతో ఆటలాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలను మాని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు హితువు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రీవెన్స్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారెడ్డి, ఎస్టీసెల్ జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్, మేధావులు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్‌రెడ్డి, ఆర్.టి.ఐ.జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణరెడ్డి, తుగ్గలి మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామాంజనేయులు, మంకి లింగన్న, గోవర్ధన్‌రెడ్డి, సత్యప్ప పాల్గొన్నారు,.

## మహాశివరాత్రికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు



**తుగ్గలి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మీటే తాండా అటవీ ప్రాంతంలోని బోరుబండ పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీశ్రీ తిమ్మగురుడు, శ్రీశ్రీ పక్కీరప్పస్వాముల వారిని దర్శించుకునేందుకు తరలి వచ్చే భక్తులకు రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మదనంతపురం పసుల శ్రీరాములు, పసుల ఈశ్వరమ్మ లు తెలిపారు. వారు మాట్లాడుతు ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కారించుకొని రెండు రోజుల పాటు భారీగా తరలివచ్చే భక్త జనులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విస్తృతస్థాయిలో అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. శ్రీశ్రీశ్రీ పక్కీరప్పస్వామి ఆశీస్సులు ఉన్నంత కాలం ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు.

## అడవి మార్గంలోశ్రీశైలం పాదయాత్ర భక్తుల సౌకర్యాల పర్యవేక్షణ





**ఆత్మకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ శ్రీశైలం పెద్దపులుల అభయ అరణ్యంలో శ్రీశైలం వెళ్లే పాదయాత్రికులకు సరైన సమయంలో అడవి మార్గంలో అనుమతులు ఇవ్వడం జరిగిందని భక్తాదులకు దర్శన భాగ్యం కల్పించలేక అటవీ శాఖ అధికారుల పనితీరుపై నింద్యాలు వేస్తే సహించేదే లేదని ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల జిల్లా ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ బి. విజయ్ కుమార్. అన్నారు బుధవారం ఆత్మకూరు వన్య ప్రాణి అటవీ డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజిలో శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లే భక్తుల సౌకర్యాల దృశ్య ఎటువంటి అజాగ్రత్త వహించకూడదని అటవీశాఖ సిబ్బందికి సూచించారు భక్తాదులతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు పెద్దపులి సంరక్షణ పర్యావరణం, అడవుల సంపద, పలు ప్రమాదాలపై భక్తులకు అవగాహన కల్పించారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ టి ఆర్ ఫీల్డ్ డైరెక్టర్, బి. విజయకుమార్ మాట్లాడుతూ శ్రీశైలం వెళ్లే భక్తులు తప్పనిసరిగా అటవీ శాఖ నిబంధనలను పాటించాలని. సుప్రీంకోర్టు ఆదేశాలతోనే అడవులలో ప్లాస్టిక్ పెనుభూతాన్ని నివారించే విధంగా చర్యలు చేపడుతున్నామని భక్తులు అందరు కూడా తమ వద్దనున్న ప్లాస్టిక్ ఆఫ్ లీటర్ మరియు వన్ లీటర్ బాటిళ్లను మరియు తినుబండారాలు ప్లాస్టిక్ కవర్లలో తీసుకొచ్చే ప్రయత్నం చేయకుండా ఉండాలని, ఫారెస్ట్ లో పలుచోట్ల చెకింగ్ పాయింట్లు ఉన్నాయని అక్కడ భక్తులు తప్పనిసరిగా తమ వద్ద గల ప్లాస్టిక్ బాటిళ్లు మరియు కవర్లను చెత్త కుండీలలో వేయాల్సి ఉంటుందని అన్నారు. అదేవిధంగా శ్రీశైలం వెళ్లే పాదాచారల భక్తులతో మాట్లాడుతూ అడవి మన అందరి సంపదాన్ని అడవులను మనము రక్షించుకుంటే మన జీవనానికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. అంతేకాకుండా అడవిలో ఉండే వన్యప్రాణులను కాపాడుకోవడం ద్వారానే మనం ప్రగతి బాట వేస్తామని ఈ ప్లాస్టిక్ భూతం అడవులలో చేరడం ద్వారా నోరులేని వన్యప్రాణులు వాటిని తిని మృత్యువాత పడుతున్నాయని. వన్యప్రాణుల మరణాలను నియంత్రించేందుకే అడవి శాఖ భక్తులపై కఠిన ఆంక్షలు విధించడం జరిగిందని దీనికి భక్తులు, ప్రజలు సహకరించి వన్యప్రాణుల మరణాలు సంభవించకుండా సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పశువుల కాపరులు పశువుల మేత కోసం అడవిలోకి ప్రవేశించే క్రమంలో బీడీలు, సిగరెట్లు, అగ్గిపెట్టెలు పూర్తిస్థాయిలో నివారించాలని ఎవరైనా అటవీశాఖ నిబంధనలకు విరుద్ధంగా అటవీ మార్గంలోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకోక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా ఎఫ్డిపిటి నంద్యాల సర్కిల్ పరిధిలోని అటవీ డివిజన్ పరిధిలో 2,260 ట్రాప్ కెమెరాల ద్వారా పెద్దపులుల ఘనంగాలను లెక్కించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఫారెస్ట్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అప్పావ్, ఫారెస్ట్ రేంజ్ అధికారులు కృష్ణ ప్రసాద్, బి.ప్రణీత పాల్గొన్నారు.


**డాక్యుమెంట్ పోయినది**

నంద్యాల జిల్లా డోన్ మండలం డోన్ గ్రామ కాపురస్థులైన బొగ్గుల వెంకట నాయుడు గారు ఈ ప్రకటన ద్వారా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నాకు 18-01-2024 తేదీన స్థిరాస్తి రిజిస్టర్ విక్రయ దస్తావేజు నెంబర్307/2024 రీత్యా పొంది ఉన్నాను. దానికి లింక్ కూడా 21-06-2018 తేదీన రిజిస్టర్ కాబడిన 2302/2018 రిజిస్టర్ కాబడిన దీనికి లింక్ కూడా 24-09-1979 తేదీన రిజిస్టార్ కాబడిన 1269/1979 విక్రయ దస్తావేజు డోన్ గ్రామమున గల జిరాక్స్ షాపుకు వెళ్లి వస్తుండగా మార్గ మధ్యంలో పోగొట్టుకున్నాను. కావునా.. యావన్మంది తెలియజేయడమేమనగా సదరు ఒరిజినల్ క్రయ విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన ఎడల కింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు : బొగ్గుల వెంకటనాయుడు డోన్.
సెల్ నెంబర్ : 7702094364

# ఓ వైపు తాగునీటి ఎద్దడి.. మరో వైపు కాంట్రాక్టర్‌కు ఫుల్‌గా నీటి సరఫరా..!

: ఖాళీ బిందెలతో రోడెక్కి న మహిళలు
-పాఠశాలకు తాగునీటి ముప్పు

జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :





మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా తాగునీటి సరఫరాలో విచి త్రి పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి ప్రారంభం కాకముందే గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. జూపాడుబంగ్లాలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో విద్యార్థినీల సౌకర్యార్థ రూ.2.55 కోట్లతో డార్మెటరీ భవనాలు, సూమారు 70 లక్షల రూపాయల వ్యయంతో అదనపు గదుల నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నిర్మాణం పనులు దక్కించుకన్న కాంట్రాక్టర్లు కట్టడాల క్యూరింగ్ కోసం యధేచ్ఛగా కస్తూరిబా పాఠశాల నీటిని వినియోగించుకుంటున ్నటప్పకి ఇటు మండలస్థాయి అధికారులు కాని, అటు పంచాయితీ అధికారులు కాని అడ్డుకోక పోవడం విచారకరం. కాంట్రాక్టర్లు నాయకులకు ముడపులు ముట్టజెప్పడంతోనే ఈ నీటి తతంగా కొనసాగుతుందనేది బహిరంగా రహస్యం. దీంతో అధికారులు కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. కస్తూరిబా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 320 మంది బాలికలు నీటి ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం పొంచి వుంది. ఇది ఇలా వుండగా క్వాటరు ్సలో 150 కుటుంబాలకు చెందిన మహిళలు నీటికోసం బుధవారం ఖాళీ బిందెలతో రోడ్డెక్కి ధర్నా నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. దీంతో కేజి రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన ఏఎస్ఐ సంజీవ ఎంపిడిఓ గోపిక ృష్ణకు సమాచారం ఇవ్వడంతో ఆయన సంఘటనా స్థలం వద్దకు చేరుకున్నారు. మూడు నెలలుగా కాలనీలో తాగునీటి సమస్య ఏర్పడిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని ఎంపిడిఓను మహిళలు నిలదీశారు. నీటి సమస్యను పరిష్కరించేంత వరకు రోడ్డుపైనే బైఠాయిస్తామని భీష్మించుకుని కూర్చున్నారు. రెండు రోజుల్లో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరిస్తామని ఎంపిడిఓ వారికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో శాంతించారు. ఈ సందర్భగా సిపిఐ నాయకులు రమేష్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మహిళల నిరసనకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు రమేష్ మాట్లాడుతూ వేసవి కాలం రాక ముందే అధికారులు గ్రామస్థులకు నీటిసరఫరా చేయడంలో ఘోరంగా విఫలమైయారని ఆరోపించారు. గ్రామాల్లో నీటి సమస్య ఎక్కడెక్కడ వుందనే విషయం తెలుసుకోవడంలో పంచాయితీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. క్వాటర్స్ కాలనీ వాసులకు తాగు నీటి సమస్య పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని రమేష్ హెచ్చరించారు. సిపిఐ మండల నాయకులు తిరుపతయ్య, పుల్ల య్య, మధు, రాజు, ఉశేనయ్య, నాగమణి, లక్ష్మిదేవి, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీశైలం బస్టాండ్‌ను జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ

నంద్యాల, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త ప్రతినిధి:



మహాశివరా త్రి ఉత్స వాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలి వచ్చే భక్తుల రాకపోకలను దృష్టిలో వుంచుకొని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను అకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్‌లో బస్సు లు సమయపాలన పాటిస్తున్నాయా లేదా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలపై ప్రయాణికులతో నేరుగా ముఖాముఖీ మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం ఇచ్చేందుకు బస్టాండ్‌లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి ఏ బస్సు ఏ ప్లాట్‌ఫాం వద్దకు వస్తుందో ఏ సమయానికి వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ప్రయాణికులకు కూర్చొనే సదుపాయం ఉందా లేదా పారిశుద్ధ్య పరిస్థితి ఎలా ఉందో టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతుందో లేదా అన్న విషయాలను పరిశీలించారు. తాగునీటి సౌకర్యం ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని అదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోనని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున ్న దృష్ట్యా రాత్రి సమయాల్లో కూడ సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సి డి4 ల్యాబ్ ప్రారంభం



కర్నూలు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి డయాగ్నొస్టిక్ విభాగంలో అత్యాధునిక సిడి4 ల్యాబ్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. వ్యాధి నిరోధక శక్తిని అంచనా వేయడంలో, అలాగే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల చికిత్సలో సిడి4 పరీక్ష అత్యంత కీలకమని తెలిపారు. ఈ సందర్భంగా డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే పరీక్షా ఫలితాలు అందించడం ద్వారా చికిత్సను మరింత వేగవంతం చేయవచ్చని అన్నారు. వైద్య రంగంలో వస్తున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ సిడి4 ల్యాబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైక్రో బయాలజీ హెచ్.ఓ.డి డా. రేణుక దేవి , జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. సోమప్ప , ఏ.ఆర్.టి మెడికల్ ఆఫీసర్ డా. ఉదయిని , వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నలుగురు యార్డ్ అసిస్టెంట్లు.. 7 రోజులు సస్పెండ్

కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 11ప్రభాతవార్త:



కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ యొక్క కూరగాయల మార్కెట్ యార్డులోకి వచ్చే జంతువులను బయటకు తరలించడములో పెట్రోలింగ్ విధులు, గేటు నందు విధులు, పర్యవేక్షక విధులలో 4 గురు యార్డు అసిస్టెంట్లు విఫలమై అయ్యారని, కావున విధులలో ఉన్న యార్డు అసిస్టెంట్లు సి.డి. రాఘవేంద్ర, ఆర్. విజయ్ కుమార్, సి. మద్దిలేటి మరియు డి. మధుసూదన్ రెడ్డి విధుల నిర్వహణలో విఫలమైన కారణంగా వారిని 7 దినముల పాటు విధుల నుండి బహిష్కిరించడమైనదనీ, మరియు ఈ ఉత్తర్వులు ముట్టిన 3 రోజుల లోపు వివరణ సమర్పించవలెను. లేని యెడల ఆ నలుగురిని విధుల నుండి పూర్తిగా తొలగించబడునని ఎంపికశ్రేణి కార్యదర్శి, ఆర్. జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

# స్టేట్ బ్యాంక్ ఖాతాదారులకు కష్టాలు



పత్తికొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:
పట్టణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో ఖాతాదారులకు కష్టాలు తప్పడంలేదు. ప్రింటింగ్ కైసిక్ మిషన్ పని చేయక ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్న బాంక్ అధికారులు పట్టించుకోవడంలేదని ఖాతాదారులు వాపోతున్నారు. ఖాతాదారుల నుండి మినీ స్టేట్మెంట్ రకరకల పేర్లతో ప్రతి సంవత్సరం ఏదో ఒక రూపంలో ఖాతాదారుల నుండి ఫీజులు వసూలు చేసుకుంటున్నారు. వారికి మాత్రం ఎలాంటి ఇబ్బందులు వచ్చిన పట్టించుకు కోవడంలేదని, ఇప్పటికైన బ్యాంక్‌కు సంభంధించిన ఉన్నతాధికారులు స్పంధించి ఖాతాదారుల ఇబ్బందులు తొలగించాలని కోరారు.

# రంజాన్ పవిత్ర మాసంలో.. గంట ముందస్తు వెసులుబాటు

– సీఎం, మైనార్టీశాఖ మంత్రి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జికి ధన్యవాదాలు తెలియజేసిన మండల మైనార్టీ అధ్యక్షుడు

హొళగుంద, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;



రంజాన్ పవిత్ర మాసంలో ప్రార్థనల కోసం ఒక గంట ముందస్తు వెసులు బాటు కల్పించడం సంతోషకరమైన విషయమని హొళగుంద మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం సీఎం చంద్రబాబునాయుడు, మైనార్టీశాఖ మంత్రి ఫరూక్, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా హొళగుంద మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ముల్లా మోయిన్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 18 నుంచి మార్చి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ముస్లీం ఉద్యోగులకు ప్రార్థనల నిమిత్తం సాయంత్రం పనివేళల ముగింపుకు ఒక గంట ముందుగానే వెళ్లేందుకు రాష్ట్రప్రభుత్వం అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ తెలియజేశారన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రంజాన్ మాసంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మైనార్టీల పట్ల టీడీపీ పార్టీకి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ముల్లా మోయిన్ పేర్కొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నారా లోకేష్ కృషి ప్రశంసనీయం - జిల్లా టీడీపీ అధ్యక్షురాలు

కర్నూలు హాస్పటల్ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



ఈ సందర్భంగా కృష్ణమ్మ మాట్లాడుతూ, ఈరోజు నారా లోకేష్ ఫీజు రియంబర్స్మెంట్ 1200 కోట్లు విడుదల చేసిన సందర్భంగా పాదయాత్రలో విద్యార్థుల కష్టాలను స్వయంగా తెలుసుకున్న నారా లోకేష్ , సమస్యల్లో ఉన్న విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడంలో ఎప్పుడూ ముందుంటారని అన్నారు. విద్య రంగానికి రాజకీయాలు దూరంగా ఉండాలంటూ లోకేష్ చెప్పిన "ఎక్కడైనా రాజకీయం చేయండి, విద్య దగ్గర రాజకీయం చేయొద్దు" అనే మాటలను ఆమె గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ క్రెడిట్ మొత్తం నారా లోకేష్ కే దక్కుతుందని పేర్కొన్నారు. కార్పొరేటర్ జగ్గయ్య మాట్లాడుతూ, రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో విడుదలైనందుకు కృతజ్ఞతగా కర్నూలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎదుట బాణాసంచా పేల్చి స్వీట్లు పంచినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి హామీ మేరకు నిధులు విడుదల చేసినందుకు భరత్ కి, నారా చంద్రబాబు నాయుడు కి, నారా లోకేష్ కి టీడీపీ కర్నూలు జిల్లా తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లికి వందనం – ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ సందర్భంగా నాగరాజ్ యాదవ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో విద్యారంగంలో అనేక డ్రాపౌట్లు జరిగాయని, ప్రతి విద్యార్థి చదువుకోవాలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. తెలుగు యువత అధ్యక్షుడు అబ్బాస్ మాట్లాడుతూ, యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వం ఇదేనని, ఫీజుల విషయంలో ఎలాంటి అడ్డంకులు లేకుండా విద్యార్థులు చదువుకోవాలనిపిలుపునిచ్చారు.

# ప్రభుత్వ సేవలు సంతృప్తికరంగా ఉండాలి



: ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ సానుకూలంగా రావాలి
: రేషన్, విద్యుత్, విద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

కర్నూలు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :
ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ శాఖలు సేవలను అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల పనితీరుపై ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి సేకరిస్తున్న ఫీడ్‌బ్యాక్ సానుకూలంగా వచ్చేలా సేవలు అందించాలని సూచించారు. జిల్లాకు మంచి ర్యాంక్ సాధించేందుకు అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. రేషన్ సరుకులు అందరికీ అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు సరుకుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎస్ఓకు ఆదేశించారు. దీపం పథకం కింద గ్యాస్ డెలివరీ బాయ్స్ మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు అదనపు డబ్బులు వసూలు చేయకుండా కట్టడి చేయాలని సూచించారు. విద్యుత్ సేవల్లో లోపాలు లేకుండా సిబ్బంది అందుబాటులో ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈకు ఆదేశించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావడంతో పాటు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన ఉండాలని డిఇఓకు సూచించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వడ్డించడంతో పాటు రుచి, నాణ్యతపై దృష్టి పెట్టాలని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ హాజరు నమోదు కచ్చితంగా నిర్వహించాలని జడ్పీ సీఈవోకు ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని జిల్లా రిజిస్ట్రార్‌ను సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, డీఎస్వో రాజా రఘువీర్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, డిఇఓ సుధాకర్, సమగ్ర శిక్ష ఏపీసీ లోకరాజు, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వేను పగడ్బందీగా.. నిర్వహించాలి

– తప్పులు దొర్లకుండా చూసుకోవాలి
– జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

దేవనకొండ, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త;
గ్రామాల్లో చేపట్టే రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని, రీ సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆదేశించారు. మండలంలోని వెలమకూరు రెవెన్యూలో జరుగుతున్న భూ రీ సర్వేని బుధవారం జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ పరిశీలించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిషా ్టత్మకంగా చేపట్టిన భూ సర్వేను పగడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ముందుగా రీ సర్వేకు సంబంధించి గ్రామసభలు నిర్వహించారు. రైతుల భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వేలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పారు. అనంతరం దేవనకొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతిఒక్క విద్యార్థి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ఉత్తీర్ణ సాధించేలా ఉపాధ్యాయులుచర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినీ, విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రహారీగోడ పక్కనే అపరిశుభ్రంగా ఉండడంతో వెంటనే శుభ్రం చేయాలని జాయింట్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డీఓ భరత్‌నాయక్, తహసీల్దార్ సుదర్శనం, ఆర్ఐ విజయభాస్కర్, మండల సర్వేయర్ నాగేంద్ర, ఎంఈఓ విజయ నిర్మలదేవి, హెచ్ఎం నజీర్అహ్మద్ పాల్గొన్నారు.



# ప్రశాంత ఎమ్మిగనూరులో కుల చిచ్చు రాజకీయం ఆపండి..

: మున్సిపల్ వైస్ చైర్మన్

ఎమ్మిగనూరు క్రైం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :



ప్రశాంతంగా, సామరస్య వాతావరణంలో ఉన్న ఎమ్మిగనూరు పట్టణంలో కుల మతాల పేరుతో చిచ్చు రేపే ప్రయత్నాలు అత్యంత బాధాకరం. అన్నదమ్ముల్లా కలిసి జీవిస్తున్న హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరుల మధ్య అనవసరంగా కుల ప్రస్తావనలు తీసుకువచ్చి సమస్యలను కులాలకు ఆపాదించడం పూర్తిగా దురుద్దేశపూరిత చర్యగా కనిపిస్తోందని మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్ బుధవారం సోషల్ మీడియా ద్వారా ఓ ప్రకటనలో తెలిపారు. కోనేరు నాగేంద్ర ప్రసాద్ విడుదల చేసిన ప్రెస్ నోట్ పరిశీలిస్తే, ఒక నిర్దిష్ట వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడినట్లు స్పష్టంగా తెలుస్తోంది. మున్సిపల్ స్థలాల్లో అధికారులు చేపడుతున్న పనులను అడ్డుకోవాలనే రాజకీయ ఉద్దేశంతోనే ఈ విధమైన వ్యాఖ్యలు చేసినట్టుగా అనిపిస్తోంది. సమస్యను పక్కదారి పట్టించి అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం సరికాద న్నారు. ఎమ్మిగనూరు అనేది అన్ని కులాలు, మతాలు కలిసి సఖ్యతతో జీవిస్తున్న పట్టణం. ఒకరి పండుగలకు మరొకరు హాజరవుతూ, శుభకార్యాలలో పరస్పరం ఆహ్వానించుకుంటూ జీవించే సంప్రదాయం ఈ పట్టణానికి ప్రత్యేకత. ఇలాంటి చోట కులాల మధ్య విభేదాలు సృష్టించాలనే యత్నాలను ప్రజలు అస్సలు సహించరు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా నేను స్పష్టం చేస్తున్నాను మున్సిపల్ పరిధిలోని ఒక్క సెంటు భూమిని కూడా వదులుకునే ప్రసక్తే లేదు. ప్రభుత్వ, మున్సిపల్ ఆస్తులను కాపాడుకోవడం మా బాధ్యత. అదే దిశగా కట్టుబడి పనిచేస్తున్నాము. స్థానిక ఎమ్మెల్యే బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి కూడా ఆ ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన స్పష్టంగా పేర్కొన్నది ఏమిటంటే మున్సిపల్ స్థలాలను కాపాడుతామని, ఒక్క అడుగు భూమి కూడా ఆక్రమణకు గురికాకుండా చూస్తామని, ఆయన ఎక్కడా కుల ప్రస్తావన చేయలేదు. ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత సమస్యను పరిష్కరించడం, విభజించడం కాదు కాబట్టి కోనేరు నాగేంద్ర ప్రసాద్ విడుదల చేసిన ప్రెస్ నోట్‌లోని కుల విభజనకు దారితీసే వ్యాఖ్యలను వెంటనే వెనక్కు తీసుకోవాలి. ఎమ్మిగనూరులో శాంతి, సామరస్య వాతావరణాన్ని చెడగొట్టే ప్రయత్నాలు మానుకోవాలి. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారు. సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి నాయకుడి బాధ్యత అన్నారు. ఈ ప్రకటనను నేను ఈరోజు రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకు అతీతంగా, కేవలం మున్సిపల్ వైస్ చైర్మన్ హోదాలోనే చేస్తున్నాని తెలియచేశారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 11,ప్రభాతవార్త.
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం, కాణిపాకం వారు బుధవారం నాడు ఉదయం శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మణినాయుడు, కార్యనిర్వహణాధికారి కె. పెంచలకిషోర్, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈ సమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస రావు, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకులు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి వస్త్ర సమర్పణ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాలలో శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. బ్రహ్మోత్స వాలలో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోవడం వలన ఎంతో ఆధ్యాత్మికానుభూతి కలిగిందన్నారు. కాణిపాక దేవస్థానం తరుపున శివరాత్రి బ్రహ్మోత్స వాలలో ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాలల సంరక్షణ కేంద్రాల.. నిర్వహణ తప్పనిసరి

: నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
: జిల్లా స్థాయి సిఫార్సుల కమిటీ సమావేశంలో 4 కేంద్రాలకు ఆమోదం
: బాలల భద్రత, ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి అవసరం

కర్నూలు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:
జిల్లాలో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ కేంద్రాలు ప్రభుత్వ నిబంధనలు, జువెనైల్ జస్టిస్ చట్టం–2015 ప్రకారం సక్రమంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. నిబంధనల అమలులో ఎలాంటి లోపాలు ఉన్నా సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లో బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన జిల్లా స్థాయి సిఫార్సు ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నాలుగు బాలల సంరక్షణ కేంద్రాలను ఆమోదించింది. బాలల భద్రత, ఆరోగ్యం, విద్య, ఆహారం, నివాస వసతి వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ బాలల సంరక్షణ కేంద్రాల పర్యవేక్షణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, కేంద్రాలను తరచుగా తనిఖీలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే కేంద్రాలు సమర్థంగా పనిచేయాలని పేర్కొన్నారు. బాలలపై నిర్లక్ష్యం, సౌకర్యాల లోపం వంటి అంశాలు ఏ సంస్థలోనైనా తలెత్తితే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల భవిష్యత్తు కోసం అన్ని శాఖలు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపారు. సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాయిస్ ఫాతిమా, సిపిఒ భారతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శారద, జిల్లా చైల్డ్ ప్రొహిబిషన్ అధికారి దివాకర్, పోలీస్ శాఖ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు కొత్త రకమైన పంటల సాగుపై మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

: డివిజన్ వ్యవసాయ శాఖ అధికారిని హేమలత

ఆత్మకూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త



ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థాన ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాల పథకం క్రింద బుధవారం మండల పరిధిలోని కొత్త రామాపురం, ఆత్మకూరు మండలంలో ప్రొద్దుతిరుగుడు నూనె గింజల పంటల మీద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆత్మకూరు వ్యవసాయ డివిజనల్ అధికారిని కే. హేమలత తెలిపారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యవసాయ శాఖ పరిశోధన అధికారులు డాక్టర్ కే వెంకటరమణ ప్రధాన శాస్త్రవేత్త (తెగుళ్ళ విభాగం), డాక్టర్ ఆర్ నసిరుద్దీన్ శాస్త్రవేత్త (అగ్రానమి), డాక్టర్ ఎస్ రమాదేవి శాస్త్రవేత్త (సస్య ప్రజననము), రైతులకు అవగాహన కల్పించారు రైతన్నలు సాగుచేసిన కొత్త రకమైన పంటలపై రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంత రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు